మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 12
పేజీలు : 3

ఆదివారం 27 జులై, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ప్రతి జిల్లాకు కోటి రూపాయలు

• అత్యవసర పనులపై ప్రభుత్వ దృష్టి

**టీ మీడియా, జులై 26 ,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అత్యవసర పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున మొత్తం రూ. 33 కోట్లను తక్షణమే విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, సహాయక చర్యలకు నిధుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం ఈ చర్య చేపట్టింది. ఈ నిధులు వర్షాల వల్ల తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, సహాయక చర్యలు చేపట్టడానికి, నష్టం జరిగిన ప్రాంతాలలో తక్షణ మరమ్మతు పనులు చేయడానికి ఉపయోగపడతాయి. జిల్లా యంత్రాంగాలు ఈ నిధులను అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# జైపాల్‌రెడ్డి స్ఫూర్తితో...
# ప్రభుత్వం నడుస్తోంది

## సీఎం రేవంత్ రెడ్డి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవం






**టీ మీడియా, జులై 26 ,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ కోసం సూదిని జైపాల్‌రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియాగాంధీ కూడా ఓసారి చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్?లో సూదిని జైపాల్‌రెడ్డి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జైపాల్ రెడ్డి స్మారక కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిథిగా పిలవడం సంతోషంగా ఉందిని అన్నారు. జైపాల్‌రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో 40 ఏళ్లపాటు జైపాల్‌రెడ్డి అజాతశత్రువుగా ఉన్నారని గుర్తు చేశారు. సమాచారహక్కు చట్టం రావడంలో జైపాల్‌రెడ్డి కృషి ఎంతో ఉందని, సంస్కరణల అమలుకు కూడా జైపాల్‌రెడ్డి ఎంతో తాపత్రయపడేవారని కొనియాడారు.

### అందరికీ నిరసన తెలిపే హక్కు ఉంది

తాను సీఎం అయ్యాక శాసన సభలో ఎవరినీ సస్పెండ్ చేయలేదని, తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే ధర్నా చౌక్ తిరిగి ప్రారంభించామని పేర్కొన్నారు. అందరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, జైపాల్ రెడ్డి స్ఫూర్తితో తమ ప్రభుత్వం నడుస్తుందని తెలిపారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ అవార్డు అందుకున్న వారికి అభినందనలు తెలియజేశారు.

"తెలంగాణ కోసం జైపాల్‌రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియాగాంధీ కూడా ఓసారి చెప్పారు. ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళు ్తన్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగింది. రాజకీయాల్లో కార్యకర్తలు కనుమరుగై వాలంటీర్లు పెరిగిపోయారు. పీవీ నరసింహారావు, జైపాల్‌రెడ్డి స్ఫూర్తి రాజకీయాల్లో కొనసాగాలి."

- రేవంత్ రెడ్డి, సీఎం

### ప్రత్యేక తెలంగాణ సాకారం అయ్యేదే కాదు

కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, తెలంగాణ నుంచి పీవీ నరసింహారావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్‌రెడ్డి మాత్రమేనని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ధనప్రవాహం తగ్గాలని జైపాల్‌రెడ్డి చెప్తుండే వారని గుర్తు చేశారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని తాము ముందుకు తీసుకెళ్తామని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర ఎన్నటికి మరువలేనిదని, జైపాల్‌రెడ్డి లేకుంటే ప్రత్యేక తెలంగాణ సాకారం అయ్యేది కూడా కాదని వెల్లడించారు.

### వారి స్ఫూర్తితో కొనసాగాలి

ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని, ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళు ్తన్నాయని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్ పెరిగిందని అన్నారు. రాజకీయాల్లో కార్యకర్తలు కనుమరుగై వాలంటీర్లు పెరిగిపోయారని పెర్కొన్నారు. పీవీ నరసింహారావు, జైపాల్‌రెడ్డి స్ఫూర్తి రాజకీయాల్లో కొనసాగాలని పిలుపునిచ్చారు.

### ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చింది

కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు అమోఘమని, ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇవ్వాళ ఏ ప్రతిపక్ష పార్టీకైనా మంచి చేస్తున్నాయని కొనియాడారు. 1969- 2019 వరకు 50 ఏళ్లు ప్రజల కోసమే కృషి చేశారని తెలిపారు. ఆయన కల్వకుర్తి ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడు అక్కడ కరెంట్ తేవడానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. గొప్ప వక్త అందుకే ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు.

### మోహన్‌గురుస్వామికి అవార్డు ప్రదానం

ఇక్ఫాయ్, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోహన్‌గురుస్వామికి సూదిని జైపాల్‌రెడ్డి అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు.

## జర్నలిస్టులకు పెన్షన్ పెంచిన సీఎం


**టి మీడియా, జూలై 26,పాట్నా:**



అర్హులైన జర్నలిస్టులకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ శుభవార్త చెప్పారు. 'బిహార్ పత్రకార్ సమ్మాన్ పెన్షన్ స్కీమ్' కింద అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 6,000 నెలసరి పెన్షన్‌ను రూ. 15,000కు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 3,000 నెలవారీ పెన్షన్‌ను రూ. 10,000కు పెంచినట్టు తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

### పాత్రికేయుల పాత్ర కీలకం

ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ. 400 నుంచి రూ. 1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యాగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీవల ప్రకటించారు.




## 17మంది ఎంపీలకు 'సంసద్ రత్న' అవార్డులు

**టీ మీడియా, జులై 26, ఢిల్లీ బ్యూరో :** 2025కుగాను లోక్‌సభలో మంచి పనితీరు కనబరిచిన 17 మంది ఎంపీలను సంసద్ రత్న అవార్డులకు ఎంపిక చేశారు. వారిలో సుప్రియా సులే (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ- శరద్‌చంద్ర పవార్), రవి కిషన్ (భారతీయ జనతా పార్టీ), నిషికాంత్ దూబే (బీజేపీ), అరవింద్? సావంత్ (శివసేన-ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) తదితర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. వరుసగా 3 పర్యాయాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చేసిన స్థిరమైన కృషిని గుర్తించి నలుగురికి ప్రత్యేక జ్యూరీ అవార్డులు కూడా ప్రకటించారు.

### వారు ఎవరంటే..?

భర్తృహరి మహతాబ్ (బీజేపీ, ఒడిశా), ఎన్‌కె ప్రేమచంద్రన్ (రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, కేరళ), సుప్రియా సూలే (ఎన్‌సీపీ, మహారాష్ట్ర), శీరంగ్ అప్ప బర్నే (శివసేన, మహారాష్ట్ర) వీరికి స్పెషల్ జ్యూరీ అవార్డులు ఇచ్చారు. వీరందరూ 16వ లోక్‌సభ నుంచి వీరు పార్లమెంట్‌లో అత్యుత్తమ పనితీరు కొనసాగించారు. ఇతర అవార్డులు గెలుచుకున్న ఎంపీల్లో ఉదయ్ వాఘ్ (బీజేపీ), నరేశ్ మహ్స్కే (శివసేన), వర్ష గైక్వాడ్ (కాంగ్రెస్), మేధా కులకర్ణి (బీజేపీ), ప్రవీణ్ పటేల్ (బీజేపీ), విద్యుత్ బరన్ మహతో (బీజేపీ), దిలీప్ సైకియా (బీజేపీ)లు ఉన్నారు.ఇక కమిటీ విభాగాల విషయానికి వస్తే, భర్తృహరి మహతాబ్ అధ్యక్షతన పనిచేసే స్టాండింగ్ కమిటీ ఆన్ ఫైనాన్స్, డాక్టర్ చరణ్‌జిత్ సింగ్ చన్నీ (కాంగ్రెస్) అధ్యక్షతన పనిచేస్తున్న స్టాండింగ్ కమిటీ ఆన్ అగ్రికల్చర్‌లకు, వారి నివేదికల నాణ్యత, పార్లమెంట్ పర్యవేక్షణకు చేసిన కృషికి మంచి గుర్తింపు లభించింది.

## పెట్టుబడులే లక్ష్యం

### సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

**టీ మీడియా, జులై 26, అమరావతి :**



రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ బయలుదేరివెళ్లారు . 5 రోజుల పాటు చంద్రబాబు సింగపూర్ పర్యటన సాగనుంది. బ్రాండ్ ఏపీ ప్రమోషన్?తో సింగపూర్‌లో దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వారికి వివరిస్తారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం, రెండో విదేశీ పర్యటనగా సింగపూర్?కు మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామికవేత్తలను కోరనున్నారు.

**1500 మంది ప్రతినిధులతో సమావేశం**


సింగపూర్?తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ సహా పలు దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు హాజరు కానున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు ఇందులో పాల్గొంటారు. ఏపీఎన్‌ఆర్టీ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి దాదాపు 1500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. సింగపూర్?లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్?లో సదస్సుకు ఈ మేర ఏర్పాట్లు పూర్తి చేశారు. వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు చేయడం వంటి అంశాలు లేవనెత్తనున్నారు. పలు దేశాలకు ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు చేయడంపై చర్చిస్తారు.ఆంధ్రప్రదేశ్?కు చెందిన నిరుద్యోగ యువతకు ఇండియాలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో ప్రధానంగా చర్చించనున్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడంపైనా చర్చ జరగనుంది. సీఎంతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అధికారుల బృందం ఈ పర్యటనలో పాల్గొననుంది. బ్రాండ్ ఏపీ ప్రమోషన్?తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ : ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 5 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు.ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు. సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు.

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ

### ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు హతం

**టి మీడియా, జూలై 26,రాంచీ:**

భద్రతా బలగాల కౌంటర్ ఇన్సర్జెన్సీ ఆపరేషన్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జార్?ండ్ (%జీష్ట్రఖ్తీఎష్ట్రఖ్అ%) లోని గుమ్లా జిల్లా ఘగ్రా అడవుల్లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య శనివారం ఉదయం జరిగిన ఎదురెదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. వీరిని నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) చీలిక వర్గమైన జార్?ండ్ జన్ ముక్తి పరిషత్ (జేజేఎంపీ)కి చెందిన వారిగా గుర్తించిట్టు అధికారులు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తికాగానే మరిన్ని వివరాలు తెలియజేస్తామని జార్?ండ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఆపరేషన్స్) మిచెల్ ఎస్ రాజ్ చెప్పారు.ఘగ్రా అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే ఇంటెలిజెన్స్ సమాచారంతో జార్?ండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కూడిన భద్రతా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు కాల్పులకు దిగడంతో ఇరువైపులా సుదీర్ఘంగా కాల్పులు చోటుచేసుకున్నాయి. భద్రతా బలగాల వైపు ఎలాంటి




ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదు.కాగా, బొకారో జిల్లాలో పది రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం శనివారంనాడు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. జూలై 16న గోమియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరహెూడేరా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రూ.5 లక్షల రివార్డు ఉన్న ఒక మావోయిస్టుతో పాటు సీఆర్‌పీఎఫ్ జవాను ఒకరు మృతిచెందారు. ఎదురుకాల్పుల్లో దురదృష్టవశాత్తూ ఒక పౌరుడు కూడా మరణించాడు.

## కార్గిల్ విజయ్ దివస్..

### అమర వీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**టి మీడియా, జూలై 26, ఢిల్లీ బ్యూరో :**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు.మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టుదలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు.1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం



చేసుకున్నారు.దాదాపు రెండు నెలల పాటు ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# రూ.16 చెల్లించని తపాలా సిబ్బంది



## వారికి రూ. వేలల్లో లాభాలు

**టి మీడియా, జూలై 26, హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులకు ప్రభుత్వం మంజూరు చేసే పింఛన్ డబ్బుల్లో చిల్లరను కాజేస్తున్న వైనమిది. గ్రామీణ తపాలా కార్యాలయాల్లో నెలనెలా జరిగే తంతు గురించి తెలిసీ డీఆర్‌డీఏ, తపాలా ఉన్నతాధికారులు వదిలేస్తున్నారు. చిల్లరే కదా? అని అధికారులు అశ్రద్ధ చూపిస్తున్నారు. ఈ కారణంగా చివరకు, 'ప్రజావాణి'లో కొందరు బాధితులు ఈ మధ్య ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చిల్లర లేదంటూ**

నిజామాబాద్? జిల్లావ్యాప్తంగా 2,68,691 మంది నెలనెలా పింఛన్లు తీసుకుంటున్నారు. వారి కోసం మొత్తం రూ.51 కోట్లు మంజూరవుతున్నాయి. నిజామాబాద్ కార్పొరేషన్, పురపాలకాల్లోని లబ్ధిదారులకు ఈ పింఛను డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఇక్కడ ఏ ఇబ్బందీ లేదు. కానీ, గ్రామీణ ప్రాంతాల్లో పోస్టాఫీస్ సిబ్బంది ద్వారా ఈ పింఛన్? డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెలా మొదటి వారం రాగానే పింఛనర్లు కార్యాలయాల వద్ద బారులుదీరుతున్నారు. దివ్యాంగులకు రూ.4,016, అలాగే ఇతర పింఛనర్లకు రూ.2,016 చొప్పున పంపిణీ అందజేస్తున్నారు. కానీ ఇక్కడి జిల్లా సిబ్బంది రూ.4000, రూ.2 వేల చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఫించన్?దారులకు చిల్లర లేదంటూ మిగతా రూ.16 కోత విధిస్తున్నారు. ప్రతినెలా ఇదే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఎవరైవరైనా గట్టిగా అడిగితేనే తప్ప చిల్లరను ఇవ్వడం లేదు. మరికొంత మందైతే చిన్న మొత్తమే కదా, గొడవెందుకని వదిలేస్తున్నారు. ఒక్కొక్క గ్రామంలో కనీసం 500 మంది వరకు పింఛనర్లు ఉంటున్నారు.

**ఒక్కో గ్రామంలో రూ.4 వేలు నష్టం?**

తపాలా, బ్రాంచి కార్యాలయాల పరిధిలో సగం మంది పింఛనుదారులు చిల్లర డబ్బులు తీసుకోవడం లేదు. అంటే ఈ లెక్కన ఒక్కో కార్యాలయం పరిధిలో నెలకు రూ.4 వేల వరకు నష్టపోతున్నారు. ఇంకా పెద్ద పంచాయతీలైతే ఈ మొత్తం ఇంకా ఎక్కువగా ఉంటోందని అంచనా. జిల్లా గ్రామీణాభివృద్ధి, తపాలా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే క్షేత్రస్థాయి సిబ్బందితే ఇష్టారాజ్యంగా మారింది.

**ఖాతా విధానమే పరిష్కారం**

నగరపాలక, పట్టణాల్లో మాదిరిగా గ్రామాల్లోనూ లబ్ధిదారులకు ఖాతాల్లో పింఛను జమ చేయాలి. ఇలా చేస్తే ఈ గ్రామాల్లో చిల్లర దోపిడీకి వీలుండదు. మూడేళ్ల క్రితం డీఆర్డీఏ అధికారులు లబ్ధిదారులతో బ్యాంక్ అకౌంట్?ను ఓపెన్? చేయించారు. ఆ వివరాలనూ సేకరించారు. కానీ, ఆయా ఖాతాల్లో ఇప్పటివరకు ఇంకా పింఛను జమ చేయడం లేదు. ఈ విషయంపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్‌ను వివరణ అడగగా 'పింఛను నగదు పంపిణీలో అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. తపాలా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి నిఘా ఏర్పాటు చేసేలా చూస్తా' అని తెలిపారు.

**ఇకపై ఫేసియల్ రికగ్నిషన్**

రాష్ట్రంలో జులై 29వ తేదీ నుంచి ముఖ గుర్తింపు (ఫేసియల్ రికగ్నిషన్) విధానంలో చేయూత పింఛన్లను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, చేనేత, గీత, ఫైలేరియా, హెచ్ఐవీ, డయాలసిస్ బాధితులకు మొత్తం 44 లక్షల మందికి రాష్ట్రంలో పింఛన్? అందజేస్తున్నారు. వృద్ధులు చాలా మంది వేళ్ల రేఖలు అదృశ్యం కావడం వల్ల బయోమెట్రిక్ సాధ్యంకాని సందర్భాల్లో వారికి పింఛన్లు రావడం లేదు. కొంతమంది పెన్షనర్ల నిధులు ఇతరులు కాజేస్తున్నారు. ఈ విషయాలన్నింటినీ పరిణనలోకి తీసుకుని ప్రభుత్వం ముఖ గుర్తింపు విధానం అమలుకు నిర్ణయించింది.

# వరాహాలు స్వైరవిహారం

- పెరిగిపోతున్న పందుల బెడద
- వీధుల్లో గుంపులుగా సంచారం

**టీ మీడియా,జులై 26, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా వనపర్తి మునిసిపాలిటీలో పందులు బెడద అధికంగా ఉంది. వీటి వల్ల పారిశుధ్య సమస్య తలెత్తి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో పెరిగిపోతున్న పందుల బెడద ఎక్కువగా ఉంది, వీధుల్లో గుంపులుగా పందులు సంచారం చేస్తున్నాయి. పందులకు డ్రైనేజీ కాలువలు, ఖాళీ ప్రదేశాలు అడ్డాగా మారాయి. పందులను ఊరికి దూరంగా తరలించాలన్న మున్సిపల్ ఆదేశాలను పెంపకందారులు పట్టించుకోవడం లేదు. అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు. పందులు సంచరించే చోట రోగాలు చాపకింద నీరేనన్నది జగమెరిగిన సత్యం. ప్రస్తుతం పట్టణం, పల్లె అన్న తేడా లేకుండా వరాహాలు ప్రజల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నాయి. జనవాసాల మధ్యన గుంపు గుంపులుగా సంచరిస్తున్నాయి. మురుగు గుంటలు, చెత్తకుప్పలను ఆవాసాలుగా చేసుకోని పుర వీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తుండడంతో ఎప్పుడు ఏ వ్యాధిబారిన పడతామోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పందులను ఊరు బయటకు తరలించ డానికి పటిష్ట చర్యలు చేపట్టకపోవడం ప్రజలకు ప్రాణాంతకంగా తయారైంది. వనపర్తి మునిసిపాలిటీలో పందులు బెడద అధికంగా ఉంది. వీటి వల్ల పారిశుధ్య సమస్య తలెత్తి ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పట్టణంలోని హరిజనవాడ, గాంధీ నగర్, గాంధీ చౌక్, మరేమ్మకుంట, పీర్లగుట్ట, వంటి కాలనీ, చెరువుల వద్ద పందుల సంచారం అధికంగా వుంది. మార్కెట్, నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. మరుగునీటి కాలువలను ఆవాసాలుగా చేసుకుని వాటిల్లో తిష్ఠ వేస్తున్నాయి. పందులను కుట్టిన దోమలు, అనంతరం మనుషులను కుడితే మెదడు వాపు వ్యాధిబారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పందుల బెడద అధికంగా వున్నప్పటికీ వాటిని నియంత్రించే విషయంలో అధికారులు నిస్సహాయస్థితిలో ఉన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పందులను ఊరి బయటకు తరలించే విధంగా పెంపకదారులకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## పేద ప్రజలకె ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**టీ మీడియా , జులై26,పెగడపెల్లి,**



మండల కేంద్రంలోని స్థానిక రెడ్డి గార్డెన్స్‌లో శనివారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ తో కలిసి పెగడపెల్లి మండలానికి మంజూరు అయిన 1079 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 62 లక్షల రూపాయలు విలువ గల 62 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకుఅందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రతి నియోజకవర్గంలో వున్న మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని, రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని,కార్డు రాని వారు మీసేవాలో కానీలేదంటే ప్రజాపాలనలో మరో సారిదరఖాస్తుచేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వమె ఇస్తుందని. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు.వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు.ప్రభుత్వం పెద ప్రజలకు,నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయనీ, తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశంకలుగతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్,డీఆర్డీఓ రఘువరన్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ తరగతులు ప్రారంభం

**టీ మీడియా, జులై 26, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరాకాలనీలోహరిజనవాడ ప్రాథమిక పాఠశాల డిజిటల్ తరగతులు ప్రారంభోత్సావ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు నవనీత వారి మిత్రులు హనీష్, భాస్కర్, శ్యామల కలిసి పాఠశాలకు డిజిటల్ తరగతుల కోసం 11 వేల రూపాయల స్మార్ట్ టీవీని బహుకరించడం జరిగింది. శినివారం స్మార్ట్ టీవీ ని ఉపాధ్యాయురాలు, నవనీతని పాఠశాల హెచ్ఎం జి రంగస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్, ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, జి. హుస్సేన్, వసంత, జిటి శ్యామ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర నాయకులు, శ్రీకాంత్ ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు 5 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఈరపోగు శ్రీనివాసులు, ఈరపోగు అంజి,యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు భాను, శివ, సుకుమార్ అందరూ కలిసి ఉపాధ్యాయురాలు నవనీత ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రభుత్వం తరపు నుంచి వచ్చిన స్కూల్ డ్రెస్సు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించిన ఉపాధ్యాయురాలు నవనీత ని వారి మిత్రులకు అతిధులందరూ సన్మానించి అభినందించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ టీవీ నిర్వహించడానికి బాగా ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులకు పాఠాలు చెప్పడం విద్యార్థులకు సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని ఇలాంటి మంచి ఆలోచనతో డిజిటల్ టీవీ ఏర్పాటుచేసిన ఉపాధ్యాయురాలు నవనితని అభినందించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో పలు సమస్యలను అతిథుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు, వెంకటేష్ ఎన్ ఎస్ యు వై జిల్లా నాయకులు శ్రీకాంత్ పాఠశాల సమస్యలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి దృష్టికి వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.



## విద్యార్థుల త్రాగునీటికి సహకరించిన మాజీ సర్పంచ్

**టీ మీడియా, జులై 26, వనపర్తి బ్యూరో :**

ఖిల్లా ఘణపురం బాలికల పాఠశాలలో త్రాగునీరు ఇబ్బంది విషయం గురించి శినివారం రిటైర్డ్ టీచర్ విశ్వనాథం ఫోనులో తెలిపిన వెంటనే పాఠశాలను సందర్శించి అక్కడ వున్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించడానికి (5000) వేల రూపాయలను పాఠశాల హెడ్ కి అందజేసిన కె వెంకటరమణ మాజీ సర్పంచ్.బోరులో రాళ్లు వెయ్యడం వల్ల వచ్చే నీరు ఆగిపోవడం, అదేవిదంగా మిషన్ భగీరత నల్లా కనెక్షన్లను కూడా కోసివేయడంతో త్రాగునీటి సమస్య ఏర్పడింది. దీనికి కారణం ఎండాకాలం సెలవుల్లో పిల్లలు అక్కడ ఆడుకోవడానికి వచ్చి ఇలాంటి పిచ్చి పనులతో నేడు విద్యార్థులకు %డ% ఉపాధ్యాయులకు ఇబ్బంది కలిగింది. ఈ పాఠశాలలో విద్యుత్ దీపాలు కూడా లేనట్లు వారు తెలపడంతో వాటిని కూడా ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.నేటి బాలలే రేపటి పౌరులు. మనం నేటి సమాజానికి ఆదర్శంగా ఉంటేనే రేపు రాబోయేతరం విద్యార్థుల్లో కూడా సేవాభావం పెంపొందుతుంది. మన తెలంగాణలో వున్న ఇలాంటి పాఠశాలల భద్రతకోసం వాచ్ మెన్లను ఏర్పాటు చేసి పాఠశాలలను రక్షించుకోవాలి. ప్రతీ పౌరుడు ప్రభుత్వ ఆస్తులు మనవిగా భావించి కాపాడుకునే భాద్యత కూడా మనపై వున్నది అని కె వెంకటరమణ మాజీ సర్పంచ్ తెలిపారు.

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు

**టి మీడియా, జూలై 26,విజయవాడ:**



ఇద్దరు సీనియర్ మావోయిస్టు దంపతులు శనివారం సరెండర్ అయ్యారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టు జోరిగె నాగరాజు అలియాస్ కమలేశ్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కమలేశ్, ప్రస్తుతం తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో ఎస్ జెడ్ సీఎం హోదాలో ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో పలు ఆపరేషన్లలో వీరు కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ వైఫల్యాలు, కేంద్ర కమిటీ విధానాలపై విసుగు చెంది, ఈ సిద్ధాంతం ఇక చెలామణి అవ్వదని గ్రహించి లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారు. కమలేష్‌పై ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 లక్షల రివార్డు, అరుణపై రూ.5 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు.లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు తక్షణ ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున చెక్కులను అందచేశామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ బృందాలు మావోయిస్టుల ఆయుధాలు, డంప్ స్వాధీనం చేసుకుందని చెప్పుకొచ్చారు. వీటిలో మొత్తం 18 ఆయుధాలు ఉన్నాయని.. 1 ఎకె-47, 2 బి జి ఎల్ లు, 5 ఎస్ ఎల్ ఆర్ లు, 2ఐ ఎన్ ఎస్ ఎ ఎస్ రైఫిళ్లు, 606 లైవ్ రౌండ్లు, 37 కిలోల కార్డెక్స్ వైర్లు, ఇతర పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చిందని.. పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు చేస్తున్నాయని వెల్లడించారు. ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారని చెప్పుకొచ్చారు. వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుందని.. అందుకే వీటిపై ప్రధానంగా దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. గతంలో లొంగిపోయిన వారికి కూడా నేడు రివార్డులు ఇస్తున్నామని ప్రకటించారు. మావోయిస్టులు పునరాలోచన చేయాలని సూచించారు ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా.



## ప్రశ్నిస్తాం, ఎదిరిస్తాం ఇదే మా ఎజెండా

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్


**టీ మీడియా,, జులై 26, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూవనపర్తికి మేలు చేస్తే అభినందిస్తాం. కీడు చేస్తే ప్రశ్నిస్తాం ఎదిరిస్తాం ఇదే మా ఎజెండా అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మా పోరాట ఫలితంగా 600 కుటుంబాలకు మేలు చేసే విధంగా చిట్యాల డబుల్ బెడ్ రూమ్ లకు రోడ్డు వేయడాన్ని స్వాగతిస్తున్నాం. అక్కడ మిగతా సౌకర్యాలు కూడా చేయాలని సంబంధిత ఎమ్మెల్యేని కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నాం . డబుల్ బెడ్రూమ్ కు వెళ్లడానికి వేసే రోడ్డుకు స్థలం ఇచ్చిన దాత రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు.గత కొన్ని రోజులుగా అఖిలపక్ష ఐక్యవేదిక పలు అంశాలపై పోరాటం చేస్తూ వస్తున్నది. కొన్ని విషయాలలో స్పందిస్తూ వాటిని సరిచేస్తున్న ఎమ్మెల్యేకి సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ వనపర్తి లో జరిగే పలు అవినీతి, అక్రమాలను కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని, ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అవినీతి ప్రధాన అంశంగా తీసుకుని అవినీతిపరులను ఓడిస్తామని, మున్సిపాలిటీలో నీతివంతంగా పాలన జరిగే విధంగా సూచనలు ఇస్తూ అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రజలకు మేలు జరిగే విధంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. టఫ్ ఐ.డీ.సీ నిధులు కొందరు కింది స్థాయి నాయకులు ఇష్టానుసారంగా వాడుతున్నారని అవసరమైన చోట కూడా రోడ్లు కాలువలు వేయాలని ప్రజల కోరుతున్నారని అవసరమైతే ఐక్యవేదిక తరపున మేము సూచిస్తామని ఎమ్మెల్యేను కోరడమైనది. అలాగే వనపర్తి జిల్లాలో కూడా ఎక్కడ అవసరమైనా అక్కడ ఐక్యవేదిక పోరాడుతూనే ఉంటుందని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, కురుమూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**టీ మీడియా, జులై 26 ,అమరచింత :**




అమరచింత మండలం లోని మస్తీపురం క్రాస్ రోడ్డు దగ్గర ఇండియన్ పెట్రోల్ పంప్ ప్రక్కన ఉన్న మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విస్తృత సాయి సమావేశంలో పాల్గొన్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చట్టం రామ్మోహన్ రెడ్డి.ఈ సమావేశంలో అమరచింత మండల , బి ఆర్ ఎస్పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటాం అని, బి ఆర్ ఎస్పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని,కష్టకాలంలో పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తలకే స్థానిక సంస్థల ఎన్నికలో అవకాశం ఇచ్చి వారిని గెలిపించుకుందాం అని అన్నారు.

## 5 రూపాయల భోజన కేంద్రం ఏర్పాటు చేయాలి

**టీ మీడియా, జులై 26, వనపర్తి బ్యూరో :**



మహబూబ్నగర్ జిల్లా మాదిరిగా వనపర్తి జిల్లా కేంద్రంలో కూడా రూ.5లకే భోజన కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.వనపర్తి జిల్లా కేంద్రం కావడంతో వివిధ పనుల నిమిత్తం గ్రామాల నుంచి ఎంతో మంది పేదలు పట్టణానికి వస్తుంటారు. వారు 80-100 పెట్టి హెూటళ్లలో భోజనం చేసే స్తోమెత లేక ఖాళీ కడుపుతో తిరిగి గ్రామానికి వెళుతూ ఉంటారు. ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేస్తే శ్రామికులు, నిరుద్యోగులు, యాచకులు, వివిధ గ్రామాల ప్రజలు నిత్యం వందల మంది ఆకలి తీర్చవచ్చు. కావున జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి స్పందించి వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏదైనా ప్రదేశంలో ఐదు రూపాయల భోజనం కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్, సిబ్బందికు సన్మానం

**టీ మీడియా ,జులై 26, ఆత్మకూరు:**

మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఆత్మకూరు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ని ఆత్మకూర్ మార్కెట్ ఆఫీస్ సిబ్బంది కలిసి సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది. అలాగే త్వరలో జరగబోయే నూతన మార్కెట్ కమిటీ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జరగబోయే ఏర్పాట్ల గురించి పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ప్రెసిడెంట్ పరమేష్ టౌన్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాస్ , మక్తల్ నియోజకవర్గ నాయకులు తులసి రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సర్దార్ పాపన్న విగ్రహాలను ఆవిష్కరించాలి

- ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గంధం నాగరాజు


**టీ మీడియా, జులై 26, వనపర్తి బ్యూరో :**



బహుజన వీరుడు చత్రపతి శివాజీ గా పేరుపొందిన సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు ఆగస్టు 18న అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించేందుకు బహుజనులతో పాటు గౌడ కులస్తులు గౌడ సంఘాల నాయకులు ఏక కావాలని బహుజనుల ఆరాధ్య దేవుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆదేశాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గంధం నాగరాజు విజ్ఞప్తి చేశారు. వచ్చే నెల ఆగస్టు 18న ఆయన జయంతి వేడుకలు నిర్వహించు కుంటున్న సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ముందు ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించే అందుకోసం వనపర్తి జిల్లా గౌడ సంఘం నాయకులు బహుజన వీరులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ముసుగు తొలగించడానికి బహుజనులు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఉవిగ్రహాలను వెంటనే ఆగస్టు 18 రోజు తెలంగాణ వ్యాప్తంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్కడ ఉన్నా కూడా ఆయన విగ్రహాలను ప్రారంభోత్సవం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను రాజకీయ లబ్ధి కోసం రాజకీయాల కోసం స్వార్థం కోసం ఉపయోగించకుండా ఆయన పేరుతో వ్యాపారం చేయకుండా నిజాయితీగా విగ్రహాలను ఏర్పాటు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అనేక చోట్ల సర్వాయి పాపన్న విగ్రహాలను ప్రారంభోత్సవం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల కోసం దళిత బహుజనుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన కృషిని ప్రతి ఒక్కరు మర్చిపోకుండా ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. వనపర్తిలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని దళిత బహుజనులు ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కోసం గౌడ కులస్తులు గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

**టీ మీడియా,జులై 26,గోదావరిఖని :**



అకాల వర్షాల పట్ల రామగుండం నియోజవర్గ పెద్దపల్లి జిల్లా ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అత్యవసరం అయితే తప్ప బయటకి వెళ్ళకూడదు,ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యం లో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.వరద ఉధృతినీ ఎప్పటికపుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్,అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే రెవిన్యూ,పోలీస్ వివిధ శాఖల అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా అవసరం ఉంటే నా నెంబర్ కు ఫోన్ చేయాలని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

# హైదరాబాద్ టూ హనుమాన్ జంక్షన్

- కార్లు తాకట్టు పెట్టి ఆపై కేసులు పెట్టించి
- వ్యాపారులను దోచుకున్న కేటుగాడు

**టి మీడియా, జూలై 26, హైదరాబాద్ బ్యూరో:**
ఓ వైపు క్రికెట్ బుకీ, మరోవైపు క్యాసినోలకు గోవా తదితర ప్రాంతాలకు జూదరులను తరలించడం, ఏం చేసినా అడ్డదారిలో వచ్చే సొమ్ము కోసమే, ఈ క్రమంలో అమాయకులను కార్లతో ఎరవేసి రూ.కోట్లలో దండుకున్నాడు. ఆ తర్వాత తానే కార్ల యజమానులకు సమాచారం ఇచ్చి పోలీసుల సాయంతో వాటిని స్వాధీనం చేసుకునేలా చేసి, డబ్బు అప్పుగా ఇచ్చిన వారందరికీ టోకరా వేశాడు.తెలంగాణలోని లంగర్‌హౌస్, మాదాపూర్, జూబ్లీహిల్స్, తదితర పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి కథ మొత్తం గత పది రోజులుగా కృష్ణా జిల్లా హనుమాన్‌జంక్షన్ చుట్టూ తిరుగుతోంది. సేకరించిన సమాచారం మేరకు గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన అజయ్ రెండేళ్ల నుంచి వివిధ రకాల కార్లను తీసుకొచ్చి హనుమాన్‌జంక్షన్ పరిసర ప్రాంతాల్లోని పలువురు చిన్నపాటి వడ్డీ వ్యాపారుల వద్ద తాకట్టు పెట్టాడు. వాటి ధర అధికంగా ఉండటం, అడిగే మొత్తం తక్కువగా ఉండటంతో ఎవరికివారే అప్పులు ఇచ్చారు.వాటిని తిరిగి వడ్డీతో సహా చెల్లిస్తూ నమ్మకం పెంచుకున్న అతడు, ఆ తరువాత ఎక్కువ సంఖ్యలో కార్లు తీసుకొచ్చి అప్పు తీసుకునే స్థాయికి విస్తరించాడు. ఈ రకంగా దాదాపు 20 మంది వద్ద భారీ మొత్తంలో నగదు తీసుకున్నాడు. ఈసారి అప్పు చెల్లించడంలో జాప్యం జరిగినా, కారు విలువలో సగానికంటే తక్కువే ఇచ్చామన్న ధీమా,




వడ్డీ పెరుగుతుందన్న ఆశతో ఎవరూ పెద్దగా ఒత్తిడి చేయలేదు.

**సివిల్ డ్రెస్‌లో వచ్చి**

కొద్ది రోజుల కిందట అజయ్ అనే వ్యక్తి సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అద్దెకు తీసుకొని తమను మోసగించాడంటూ కొందరు వ్యక్తులు హనుమాన్జం?క్షన్‌లో తాకట్టు పెట్టుకున్న వారి వద్దకు వచ్చారు. సివిల్ డ్రెస్‌లో ఉన్నవారిని తెలంగాణ పోలీసులుగా చెప్పి చాలా మంది వద్ద రాత్రికి రాత్రే కార్లు తీసుకెళ్లిపోయారు. ఒకరిద్దరు మాత్రం వారిని ప్రతిఘటించారు. అధికారికంగా హనుమాన్‌జంక్షన్ సర్కిల్ పరిధిలో మూడు కార్లు మాత్రమే తీసుకెళ్లినట్లుగా ఉన్నా, అనధికారికంగా 20కు పైగా కార్లు ఉన్నట్లు సమాచారం.

**వెలుగులోకి నయా దందా - సగం ధరకే కొత్త బైక్?**

భారీ దందా : అజయ్ హైదరాబాద్‌లోని పలు ట్రావెల్స్ ఏజెన్సీల వద్ద సెల్ఫ్ డ్రైవింగ్ ప్రాతిపదికన అద్దెకు తీసుకుని ఈ దందా ప్రారంభించాడు. అమరావతిలో కార్లకు మంచి గిరాకీ ఉందని నమ్మబలికి దాదాపు 123 కార్లు తీసుకుని చిత్తూరు, కడప మొదలుకొని విశాఖపట్నం వరకు పలువురి వద్ద వాటిని తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నట్లుగా జంక్షన్‌లోని బాధితులు చెబుతున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత డ్రైవరు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం.

**పరస్పర అవగాహనతోనేనా?**

అజయ్ మోసాలకు విజయవాడకు చెందిన ఒకరు, హనుమాన్ జంక్షన్‌కు చెందిన మరొకరు పూర్తి అండగా ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మరోవైపు కార్లు తాకట్టు పెట్టడం, ఆ తర్వాత జీపీఎస్ ట్రాకర్ ద్వారా అవి ఎక్కడున్నాయో గుర్తించి ట్రావెల్స్ యజమానుల చేత కేసులు పెట్టించి స్వాధీనం చేసుకోవడం పరస్పర అవగాహనతో కొనసాగిన దందాగానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై హనుమాన్‌జంక్షన్ ఎస్సై వి. సురేష్‌ను సంప్రదించగా ఈ కేసుతో తమకు ఎలాంటి సంబంధం లేదని, తెలంగాణ పోలీసులు వచ్చి ఎఫ్ఐఆర్‌లు చూపించి, స్థానికంగా ఉన్న కొందరి వద్ద ఉన్న కార్లు తీసుకెళుతున్నట్లు మాత్రమే సమాచారం ఇచ్చారన్నారు.

## యువతిపై అంబులెన్స్‌లో అత్యాచారం

- ఆలస్యంగా వెలుగు చూసిన దారుణం

**టీ మీడియా, జులై 26 ,బోధ్ గయ:**



బిహార్‌లో దారుణం జరిగింది. హెూంగార్డు పరీక్షకు హాజరైన యువతిపై అంబులెన్స్‌లో అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బోధ్ గయలోని పరేడ్ గ్రౌండ్‌లో గురువారం హెూంగార్డు దేహదారుఢ్య పరీక్షను నిర్వహించారు. అదే ప్రాంతానికి చెంది ఓ యువతి పరీక్షకు హాజరయ్యింది. పరీక్ష సమయంలో ఆమె స్పృహ కోల్పోయింది. దీంతో ఆ యువతిని ఆస్పత్రికి తరలించాలని అధికారులు సూచించారు. ఆస్పత్రికి తీసుకువెళు_న్న సమయంలో అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్ ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. యువతి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని అంబులెన్స్ డ్రైవర్ వినయ్ కుమార్, టెక్నీషియన్ అజిత్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీ దృశ్యాలు, ఫోరెన్సిక్ ఆధారాలతో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆమెపై అత్యాచారం జరిగినట్టు వైద్యులు నిర్ధరించారని పోలీసులు చెప్పారు. నిందితులపై తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈ అత్యాచార ఘటన బిహార్ సంకీర్ణ ప్రభుత్వంలో చిచ్చు రేపింది. ఈ ఘటనపై లోక్ జనశక్తి పార్టీ చీఫ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాస?వాన్ విమర్శలు గుప్పించారు. బిహార్‌లో హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలుపెరిగి పోతున్నాయని మండిపడ్డారు. నేరస్థుల ముందు బిహార్ యంత్రాంగం తేలిపోయిందన్నారు. క్రైమ్ రేటును ప్రభుత్వం తగ్గించలేకపోతోందని ప్రజలు సురక్షితంగా జీవించలేక పోతున్నారని తెలిపారు. శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయన్న కేంద్రమంత్రి ప్రజలను రక్షించలేని నీతీశ్ కుమార్ ప్రభుత్వానికి మద్దతిచ్చినందుకు అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు.



## తెలంగాణలో రోడ్డు ప్రమాదం

- ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీలు దుర్మరణం


**టి మీడియా, జూలై 26, చౌటుప్పల్ :**
తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు డీస్పీలు దుర్మరణం పాలయ్యారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం వద్ద స్కార్పియో వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం పక్క రోడ్డుపై పడగా వేగంగా వచ్చి ఓ లారీ స్కార్పియోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు డీఎస్పీలు చక్రధర్‌రావు, శాంతారావు ప్రాణాలు కోల్పోయారు.వీరిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌కు చెందిన పోలీసులుగా గుర్తించారు. ఈ ఘటనలో ఏఎస్పీ దుర్గాప్రసాద్‌కు గాయాలయ్యాయి. అదేవిధంగా డ్రైవింగ్ చేస్తున్న కానిస్టేబుల్ నర్సింగరావు తీవ్రంగా గాయపడటంతో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి తరలించారు. ఖైరతాబాద్‌లోని ఇంటెలిజెన్స్ కార్యాలయంలో టెస్ట్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. తర్ఫీదులో భాగంగా తరచూ పర్ఫార్మెన్స్ టెస్టుల్లో డీఎస్పీలు పాల్గొంటున్నారు.ప్రమాదంలో మృతి చెందిన చక్రధర్‌రావు స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు కాగా, శాంతారావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా డోలా గ్రామంగా అధికారులు తెలిపారు. రాత్రి సమయంలో వీరు బయలుదేరగా, ఉదయం నార్కట్‌పల్లి వద్ద కారు బ్రేక్ డౌన్ అయినట్లు తెలుస్తోంది. గాయపడిన ఇద్దరికి ప్రాణాపాయం లేదని తెలిపిన కామినేని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఏఎస్పీ దుర్గాప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయినట్లు వైద్యుల వెల్లడించారు. డ్రైవర్ నర్సింగరావు భుజం ఫ్రాక్చర్ అయినట్లు పేర్కొన్నారు. డ్రైవర్ పక్కన కూర్చుని సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో దుర్గాప్రసాద్‌కు ప్రాణనష్టం తప్పినట్లు తెలుస్తోంది.రోడ్డుప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు మృతి పట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు మృతి చెందడంపై హెూంమంత్రి అనిత, ఇతర మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రమాదంపై ఉన్నతాధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని హెూంమంత్రి అనిత ఆదేశించారు. ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల మృతి దురదృష్టకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలు ఏర్పాటు

**టీ మీడియా, జులై 26,అమరావతి:** ఆంధ్రప్రదేశ్ చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలను శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కో కమిటీలో 10 నుంచి 12 మంది సభ్యులని నియమించింది. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సదుపాయాలు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. బీద రవిచంద్ర యాదవ్ అధ్యక్షతన బీసీ సంక్షేమ




కమిటీ, వర్ల కుమార్ రాజా అధ్యక్షతన ఎస్సీ సంక్షేమ కమిటీ, మిర్యాల శిరీష దేవి అధ్యక్షతన ఎస్టీ సంక్షేమ కమిటీ, నజీర్ అహ్మద్ అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ కమిటీ, గౌరు చరిత అధ్యక్షతన మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ, తోట త్రిమూర్తులు అధ్యక్షతన సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ కమిటీ ఏర్పాటు చేశారు.శాసనమండలి చైర్మన్ మోషేనురాజు అధ్యక్షతన సభా నియామాల కమిటీ, తెలుగు భాష-సంస్కృతి అభివృద్ధి కమిటీ, జకియా కానమ్ నేతృత్వంలో అర్జీల కమిటీ, రవీంద్రబాబు నేతృత్వంలో సభా సమక్షంలో ఉంచే పత్రాల కమిటీ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతన నైతిక విలువల కమిటీ, బీటీ నాయుడు అధ్యక్షతన విశేషాధికారాల కమిటీ, ఇసాక్ బాషా అధ్యక్షతన ప్రభుత్వ హామీల కమిటీని ఏపీ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఇవాళ(శనివారం) ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఓ ప్రకటన విడుదల చేశారు.




## ఉపాధ్యాయుల పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్

**టీ మీడియా, జులై 26,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని గవర్నమెంట్ స్కూల్ టీచర్స్‌కు గుడ్ న్యూస్ ఇది. ప్రభుత్వం ఎట్టకేలకు ఉపాధ్యాయుల పదోన్నతులపై నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత ఫైల్‌పై సంతకం చేయడంతో.. పదోన్నతుల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులపై ప్రభుత్వం స్పందించడంతో ఎస్జీటీలు (సెకండరీ గ్రేడ్ టీచర్లు), స్కూల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇది మంచి ఊరటగా చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2000 మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ లభించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేయనున్నారు.

# ప్రొఫెసర్ పొరపాటు

## ఒకే సబ్జెక్టులో 138 ఫెయిల్

- సవరించి ఫలితాలు విడుదల చేసిన జేఎన్‌టీయూ

**టి మీడియా, జూలై 26, హైదరాబాద్ బ్యూరో:**
పాఠశాల రోజుల్లో ఉపాధ్యాయులు ఏవైనా పరీక్షలు నిర్వహించినప్పుడు పేపర్లు రాసిన తర్వాత క్లాస్?లో ఉన్న విద్యార్థులతోనే ఒకరి పేపర్? మరొకరికి ఇచ్చి దిద్దించిన రోజులు మీకు గుర్తుకు వచ్చి ఉంటాయి. స్నేహితుడి పేపర్? వస్తే మాత్రం ఎక్కువ మార్కులు వేస్తాం. నచ్చనివారిది అయితే ఉన్న మార్కులు తీసేసి తక్కువ మార్కులు లేదా ఫెయిల్? అయ్యేలా చేసిన విషయాలు గుర్తుకు వచ్చాయా? అయితే ఈ స్టోరీ మాత్రం అందుకు భిన్నంగా ఉంది.ఓ ప్రొఫెసర్ ఏకంగా 138 మంది విద్యార్థులను ఫెయిల్ చేశారు. అది విద్యార్థులపై ద్వేషంతో కాదు. ఒక చిన్న తప్పిదంతో అలా జరిగింది. జవాబు పత్రాలు దిద్దడంలో ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో మూడు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. కాగా ఫెయిల్? అయిన ఓ విద్యార్థి ఈ విషయాన్ని గుర్తించాడు. వెంటనే దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. కాగా రెండోసారి సరిచేసి ఫలితాలను



ప్రకటించాల్సి వచ్చింది.పూర్తి వివరాల్లోకి వెళితే, జేఎన్?టీయూ నాలుగో సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు గత నెలలో పూర్తయ్యాయి. కాగా వాటి ఫలితాలు ఈ నెల 17న ప్రకటించారు. చివరి సంవత్సరంలో క్రెడిట్ బేస్డ్ సబ్జెక్టు ఎన్విరాన్?మెంటల్ ఇంపాక్ట్ అసెస్?మెంట్ (ఈఐఏ) ఉంటుంది. ఈ సబ్జెక్టులో శ్రీదత్త, మల్లారెడ్డి, షాదన్? కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తీర్ణత కాలేదు. దీంతో విద్యార్థులంతా వారికి వచ్చిన మార్కులు చూసి ఆశ్చర్యపోయారు. పరీక్షల్లో ఎంత బాగా రాసినా ఎలా ఫెయిల్ అయ్యామని విద్యార్థులంతా అనుకున్నారు. అయితే ఎవ్వరూ కూడా ఈ విషయాన్ని సీరియస్?గా తీసుకోలేదు.పరీక్షల విభాగం అధికారులకు మెయిల్ ద్వారా ఫిర్యాదు : అయితే శ్రీదత్త కళాశాలకు చెందిన ఓ విద్యార్థి మాత్రం అందరికంటే భిన్నంగా ఆలోచించాడు. దీనిని ఎలాగైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకున్నాడు. ఆ విధంగానే జేఎన్?టీయూ పరీక్షల విభాగంలోని అధికారులకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశాడు.

**మరో మారు చెక్ చేయాలి**

ఈఐఏ సబ్జెక్టులో ఎక్కువ మంది ఫెయిల్ అయ్యే అవకాశం లేదని దానిలో విద్యార్థి వివరంగా తెలిపాడు. ఫలితాలను మరో మారు చెక్ చేయాలని కోరాడు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 138 మంది విద్యార్థులు ఈఐఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారని గుర్తించారు. వారి జవాబు పత్రాలను రెండోసారి పరిశీలించి చూశారు. ఈ క్రమంలో ఆ పరీక్ష పత్రాలను దిద్దిన ప్రొఫెసర్? పొరపాటు చేసినట్లు తేల్చారు.

**రెండు సెషన్స్? లలో వేర్వేరు ప్రశ్నాపత్రాలు**

ఈ సబ్జెక్ట్?ను ఉదయం, సాయంత్రం రెండు పూటల సెషన్స్?లో వేర్వేరు ప్రశ్నాపత్రాలతో పరీక్షలు నిర్వహించారు. వీటిని దిద్దిన ప్రొఫెసర్ పొరపాటున ఉదయం ప్రశ్నా పత్రంతో సాయంత్రం జవాబు పత్రాలను కూడా దిద్దినట్లు అధికారులు గుర్తించారు. కాగా వెంటనే సాయంత్రం ప్రశ్నాపత్రంతో ఫెయిలైన పేపర్లను మళ్లీ దిద్దించగా విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు. దీంతో గురువారం రాత్రి సరిచేసిన ఫలితాలను అధికారులు ప్రకటించారు.



## సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ మోసం

- వేరే వాడి వీర్యంతో సంతానం
- గతంలో విశాఖలో కేసు

**టీ మీడియా, జులై 26 ,హైదరాబాద్ బ్యూరో :**
సాధారణంగా ఏ యువతి అయినా పెళ్లి అయిన తర్వాత అమ్మ అని పిలిపించుకునేందుకు పరితపిస్తుంది. అయితే ప్రస్తుత జీవన శైలి, మారుతున్న జీవన విధానం ప్రకారం సంతానం అందటం పెద్ద సమస్యగా మారింది. దీంతో భార్యాభర్తలు ప్రైవేటు ఆస్పత్రులు, టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ లో ఓ భారీ స్కామ్ బట్టబయలు అయింది. సంతానం కలిగిస్తామని రూ. లక్షలు లక్షలు గుంజుతున్న టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్లు అడ్డదారులు తొక్కుతున్నాయి. అలా ఎవరిది పడితే వారి వీర్యంతో సంతానోత్పత్తి చేస్తున్నారు అక్కడి వైద్యులు. ఈ ఉదంతం తాజాగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ లో దారుణమైన సంఘటన జరిగింది. ఓ జంటకు పిల్లలు లేరు. పిల్లల కోసం పరితపించిన ఆ కపుల్స్ హైదరాబాద్ లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను ఆశ్రయించింది. అయితే తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని కోరింది ఆ మహిళ. అందుకు విరుద్ధంగా వైద్యురాలు ఆమె భర్త వీర్యకణాలతో కాకుండా వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించింది. అయితే అప్పుడు ఆ మహిళ గుర్తించలేదు. డెలివరీ అయ్యాక బిడ్డ పోలికలు, రంగుతో పాటుగా రకరకాల అనుమానులు ఉండటంతో సదరు కపుల్స్ శిశువుకు డి ఎన్ ఎటెస్ట్ చేయించింది. అయితే పరీక్షల్లో అది వేరే వారిదిగా తేలింది. దీంతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బట్టబయలు అయింది. దీంతో బాధితురాలు తన భర్తతో కలిసి పోలీసులను ఆశ్రయించింది. దంపతులు అందించిన ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై సికింద్రాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకులు, సంబంధిత వైద్యురాలిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. . టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో సరోగసి కోసం పెద్ద ఎత్తున్న వీర్యం నిల్వ చేసినట్టు గుర్తించారు. వీర్య సేకరణ కోసం అక్రమ పద్ధతిని పాటిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై వచ్చిన ఫిర్యాదులపై బెజవాడ పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో విశాఖలో ఒక కేసుకు సంబంధించి సృష్టి డాక్టర్ అరెస్ట్ అయ్యారు. 2018లో ఐదేళ్ల పాటు హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేసింది తెలంగాణ మెడికల్ కౌన్సిల్. ఆ తర్వాత 2020లో డాక్టర్ కరుణ పేరుతో లైసెన్స్ తీసుకుని ఆసుపత్రి నిర్వహించినట్టు గుర్తించారు పోలీసులు. తాజా ఘటనతో ఆసుపత్రి లైసెన్స్ వ్యవహారంతో పాటు బ్రాంచిలో ఎంత మంది పిల్లలకు జన్మించారు అనే విషయాలను ఆరా తీస్తున్నారు.

## కురుమూర్తి స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**టీ మీడియా, జులై 26, చిన్నచింతకుంట:**




శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపూర్ శ్రీ వారి హుండీ లెక్కింపు జరిగింది. వచ్చిన ఆదాయం రూ 7,56,493 రూపాయలు వచ్చిందని ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మరియు ఇఓ మదనేశ్వార్ రెడ్డి దేవాదాయ శాఖ పరిశీలకులు శ్రీనివాస్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ పాలకమండలి సభ్యులు భాస్కర చారి శేఖర్ భారతమ్మ నాగరాజు బాదం వెంకటేశ్వర్లు రాములు చక్రవర్దన్ రెడ్డి కమలాకర్ ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ అనంత విజయ్ మరియు వివిధ సేవ సమితి వారు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## భాగ్యనగరాన్ని వీడని ముసురు

- నిండుకుండలా హుస్సేన్ సాగర్
- దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల

**టి మీడియా, జూలై 26, హైదరాబాద్ బ్యూరో :**




రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ రెండు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది

**వర్షాలతో పొంగిపోతున్న డ్రైనేజీలు**

హైదరాబాద్? పరిధి?లో ఉదయం నుంచి పలు చోట్ల వర్షం పడుతోంది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బేగంపేట్, ప్యాట్నీ ప్యారడైజ్ మారేడుపల్లి, చిలకలగూడ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. గత రెండు రోజులుగా చిరుజల్లులు కురుస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో రహదారులన్నీ జలమయయ్యాయి. పలుచోట్ల ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో డ్రైనేజీలు పొంగిపోతున్నాయి. రహదారులపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.టోల్-ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయండి : 3 రోజులుగా ఏకదాటిగా వర్షం, ముసురుతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. భారీవర్షాలతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వర్షంతో రోడ్లపై భారీగా నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. దీంతో గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆఫీసులకు వెళ్లేవారు, తిరిగి వచ్చేవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రమాదాలు జరగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తం అయ్యారు. వానాకాలంలో పడిపోయిన చెట్లు, రోడ్లపై నిలిచిన నీరు వంటి సమస్యలు ఎదురైతే తక్షణమే జీహెచ్?ఎంసీ ఏర్పాటు చేసిన టోల్-ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు సూచించారు. మాసబ్ ట్యాంక్ సమీపంలో రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.నిండుకుండలా హుస్సేన్? సాగర్ : గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హుస్సేన్? సాగర్ నిండుకుండలా మారింది. ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద నీరు హుస్సేన్? సాగర్ చేరుకోవడంతో తూము గేట్లు ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ట్యాంక్? బండ్?కు భారీగా చేరుతున్న వరద నీరుతో హుస్సేన్? సాగర్? ఫుల్? ట్యాంక్?లా తయారయ్యింది. జలాశయం? పూర్తి స్థాయి నీటి మట్టం 514.75 మీటర్లు. గరిష్ఠ స్థాయికి నీటిమట్టం చేరుకోవడంతో నాలుగు తూమ్?ల నుంచి నీటిని బయటకు విడుదల చేస్తున్నారు. ఇన్? ఫ్లో మరింత పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై జీహెచ్?ఎంసీ అధికారులు పరిశీలన చేస్తున్నారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**టీ మీడియా, జులై 26,హైదరాబాద్:** చారిత్రాత్మకమైన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ( వ్యాఖ్యానించారు. ఆలోచనలు ఏమైనా, భావజలాలు ఏమైనా స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, అన్ని హక్కుల్లో భావ ప్రకటన స్వేచ్ఛ చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వార్షికోత్సవాన్ని ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఇవాళ(శనివారం జులై 26) ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. యుద్ధం చేసి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అనుభవించాల్సిన స్వేచ్ఛ జీవితాన్ని కోల్పోయామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క.అలాగే పీపుల్స్ మార్చ్ సందర్భంగా ప్రజల సమస్యలను విన్నామని, కళ్లారా చూశామని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితులు మారాలని ప్రజా ప్రభుత్వంగా కలిసి ముందుకు వెళ్లాలని అనుకున్నామని, అది ఇప్పుడు తమ ప్రభుత్వంలో సాధించామని నొక్కిచెప్పారు. ఉన్నత విద్యను స్కిల్ బేస్డ్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేశామని, అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామని చెప్పారు. ప్రతి బిడ్డకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ భాషగా ఉన్న ఇంగ్లీష్ భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు మల్లు భట్టి విక్రమార్క.